ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
ఆదివారం 7, సెప్టెంబర్ 2025



వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను

# ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

టెర్మినేటైన జేఎంఈటీ ట్రైనీ ఉద్యోగుల

# జీవితాల్లో వెలుగులు



* పునర్ నియామకానికి ఉత్తర్వులు జారీ
* క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
* సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్



నస్పూర్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టెర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో **మిగతా 2లో..**



# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వినియోగదారులకు నాణ్యమైన ఆహార ఉత్పత్తుల సేవలు అందించాలని ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షకురాలు భార్గవి కంచాల అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం.గార్డెన్‌లో హోటల్ వ్యాపార నిర్వహకులు వివిధ దుకాణాల వ్యాపార యజమానులకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన ఫుడ్ రంగులను వినియోగించరాదని. టెస్టింగ్ ఉప్పు వేయవద్దని, తడి పొడి చెత్త కోసం వేరు వేరు డస్ట్‌బిన్‌లు వాడాలని, హోటల్ దుకాణ సముదాయాలలో ఆహార పదార్థాలు పాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ **మిగతా 2లో..**

సంకల్ప్ ప్రత్యేక కార్యక్రమంలో

# చట్టాలపై అవగాహన

✪ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

జిల్లా మహిళా సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజులపాటు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు అన్నారు. శనివారం **మిగతా 2లో..**



